

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం । 21 । మార్చి । 2026




# బెల్ట్ జోరు పట్టించుకోరు



- మొద్దు నిద్రలో మంథని ఎక్సైజ్ శాఖ
- మంథనిలో ఎక్సైజ్ శాఖ ఉన్నట్టా?... లేనట్టా...?
- మంథని పట్టణం బయట ఎక్సైజ్ శాఖ
- మహనీయుల విగ్రహాల చుట్టూ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి :**

పెద్దపల్లి జిల్లా మంథనిప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అందుబాటులో లేకపోవడంతో అదే అవకాశంగా భావిస్తున్న కొంతమంది వ్యక్తులు ఏదేచ్ఛగా బెల్ట్ షాపులను విచ్చలవిడిగా మిగతా.. 2లో



# కాసులివ్వు.. కానిచ్చేసుకో?

- దుండిగల్ టౌన్ ప్లానింగ్‌లో అవినీతి కంపు
- దుండిగల్ టౌన్ ప్లానింగ్‌లో ఏసిబి దాడులు జరిగినా మారని అధికారుల తీరు
- కమర్షియల్ జోన్ అంటూ ఫైల్ రిజెక్ట్
- అవినీతి అధికారుల తీరుతో ప్రభుత్వ,ఆదాయానికి భారీగా గండి
- ముడుపులతో ముల్లాఖాత్
- అనుమతులు లేకున్నా కొనసాగుతున్న నిర్మాణ పనులు

2లో



# నేడే సరస్వతీ అంత్య పుష్కరాలు షురూ

**అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి :**

మే 21 నుండి జూన్ 1 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది.పుష్కర స్నానాలు 12 రోజుల పాటు జరగనున్నాయి. ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే

### కంచి స్వామీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ తొలి పుష్కర స్నానం

అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద క్వయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. భక్తులు అధిక సంఖ్యలో మిగతా.. 2లో

# ప్రతి శాఖ...ప్రగతి పథం




## ప్రగతి ప్రణాళిక సిద్ధం చేయాలి

## జిల్లా స్థాయి సభ విజయవంతం చేయాలి

## కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ నెల 22న శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించే జిల్లా స్థాయి సభ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి సభ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం నుండి జిల్లా స్థాయిలో వివిధ శాఖల నుండి అనేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, వాటన్నింటినీ డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శించాలని సూచించారు. ప్రతి శాఖకు సంబంధించిన ప్రగతిపై పది నిమిషాల సమాచారం సిద్ధం చేయాలని తెలిపారు.

ప్రభుత్వ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులు, ప్రతి శాఖలో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, లబ్ధిదారుల ఎంపిక, ఆర్థికపరమైన లబ్ధి, వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, బడిబాట, జాబ్ మేళా వంటి కార్యక్రమాలను గురించి ఈ సభలో వివరించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మిగతా.. 2లో

# కాసులివ్వు.. కానిచ్చేసుకో?

- దుండిగల్ టౌన్ ప్లానింగ్‌లో అవినీతి కంపు
- దుండిగల్ టౌన్ ప్లానింగ్‌లో ఎసిబి దాడులు జరిగినా మారని అధికారుల తీరు
- కమర్షియల్ జోన్ అంటూ ఫైల్ రిజెక్ట్
- అవినీతి అధికారుల తీరుతో ప్రభుత్వ,ఆదాయానికి భారీగా గండి
- ముడుపులతో ముల్లాఖాత్
- అనుమతులు లేకున్నా కొనసాగుతున్న నిర్మాణ పనులు



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కాసులిస్తే కానీ పనేమి లేదు. లెక్క ముల్లె అప్పజెప్పితే అక్రమమైనా సక్రమవ్వుద్ది. కాసులివ్వకుంటే కమర్షియల్ జోన్ అంటూ తిరకాసు.

దుండిగల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి






తిమింగలాలు న్నాయి. ఒక ప్రక్కన ఏసిపి దాడులు జరిగిన అధికారుల తీరు మారడం లేదని విమర్శిస్తున్న ప్రజలు... దుండిగల్ సర్కిల్ లో అక్రమ నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా, యేదేచ్ఛగా, కొనసాగుతున్నాయి. దుండిగల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ సమీపంలోని మసీద్ దర్గా ఎదురుగా ఉన్న కేతారమ్ చౌదరి, జ్యోతి చౌదరిలు ఇంటి నిర్మాణం కోసం ప్లానర్ వీరారెడ్డి ద్వారా ఇంటి నిర్మాణానికి బిల్డ్ నౌలో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఫైల్స్‌ను పరిశీలించిన టిపిఎస్ అధికారి ఇది కన్సర్వేషన్ జోన్, కమర్షియల్ జోన్ అంటూ సాకులు చెప్పి రెండు ఫైల్స్ ను రిజెక్ట్ చేసాడు. ఆ తరువాత సదరు ఇంటి యజమానుల నుంచి ముడుపులు అందగానే మళ్ళీ అప్లై చేయండి అంటూ సెలవిచ్చాడు. దీంతో అనుమతులు రాక ముందే పనులు జోరు అందు కోవటం విశేషం. ఇది దుండిగల్ టౌన్ ప్లానింగ్ అధికారుల లీలలు. ఇటీవల ఏసీబీ దాడులు జరిగిన ఇక్కడ అవినీతి కంపు మాత్రం మారక పోవటం విశేషమంటున్న స్థానిక ప్రజలు.


# నేడే సరస్వతీ అంత్య పుష్కరాలు షురూ

మొదటి పేజీ తరువాయి..

వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.30.63 కోట్ల నిధులను కేటాయించింది.

పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాలు నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతో పాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు.

పుష్కరాలకు హాజరయ్యే ప్రజల సౌకర్యార్థం అధికారులు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 మరుగుదొడ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు.



### 300 మంది వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులు ఏర్పాటు


కాళేశ్వరం పుష్కరఘాట్‌లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను వైద్యులు, వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని 300 మందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు అందుబాటులో ఉంచనున్నారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు.

### 245 ఎకరాల్లో 1.70 లక్షల వాహనాల పార్కింగ్‌కై ప్రత్యేక ఏర్పాట్లు

ఈ సారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, దేవాలయం తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కర ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

### 100 మంది గజ ఈతగాళ్ల నియామకం





పుష్కర స్నానాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు తలెత్తకుండా 100 మంది గజ ఈతగాళ్లను నియమించారు. వీటితోపాటు సేఫ్టీ బోట్స్, లైఫ్ రింగ్స్, ఎస్.డి.ఆర్.ఎఫ్ టీంలను నియమించారు.

పుష్కర కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు ఈఓ కార్యాలయంలో మీడియా సెంటర్ ఏర్పాటు చేశారు.

# ప్రతి శాఖ...ప్రగతి పథం

మొదటి పేజీ తరువాయి..

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు సభలో



వివరించాలని తెలిపారు. సాధించిన విజయాలపై శాఖలు ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పడం వంటివి జిల్లా స్థాయి సభలో నిర్వహించాలని అన్నారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై వివరించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా స్థాయి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, సిపిఓ రామ్ దత్తారెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బెల్ట్ జోరు పట్టించుకోరు

మొదటి పేజీ తరువాయి..

ప్రారంభిస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువవడంతో కిరాణా దుకాణాల మాదిరి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు.

దీంతో మందుబాబులకు రాత్రింబవళ్లు తేడా లేకుండా జనావాసాల మధ్యలో మద్యం అందుబాటులో ఉండడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఏ సమయంలో పడితే ఆ సమయంలో మందుబాబులు వస్తుండడంతో మహిళలు కనీసం బయట పనులు నిర్వహించుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

బెల్ట్ షాపులను నిర్వహించాలంటే ఎక్సైజ్ శాఖ అనుమతితో నిర్ణిత సమయంలో నిర్వహించుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి ఇష్టానుసారంగా బెల్ట్ షాపు యజమానులు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.

పిలిస్తే పలుకుతా అనే రీతిలో బెల్ట్ షాపులు అందుబాటులో ఉండడంతో ఎప్పుడు పడితే అప్పుడు మందుబాబులు మద్యం సేవిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు.

సాక్షాత్తు మంథనిలో మహనీయుల విగ్రహాల ముందే యదేచ్ఛగా మద్యం దుకాణాలతో పోటీ పడుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు అంటే అధికారుల పర్యవేక్షణ ఎంతవరకు ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఎవరికి అందాల్సినంత వారికి అందుతుండడంతో అధికారులు అంటిముట్టనట్టుగా వ్యవహరిస్తున్నట్టు జోరుగా చర్చ జరుగుతోంది.

గ్రామాలలో ఉండే గుడుంబా స్థావరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారు లు ఇష్టానుసార రీతిలో వైన్ షాపుల మాదిరి బెల్ట్ షాపులు నిర్వహించే వ్యక్తులపై ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

ఏ సమయంలోనైనా బెల్ట్ షాప్ ల ద్వారా మద్యం అందుబాటులో ఉండడం దీనికి తోడు డబ్బులు లేకున్నా ఉద్దెర గా సైతం మద్యం దొరుకుతుండడంతో యువత బానిసలుగా మారి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటూ, తిరిగి డబ్బులు కట్టలేని పరిస్థితిలో దొంగతనాలకు పాల్పడుతూ కుటుంబ వ్యవస్థను నాశనం చేసుకుంటున్నారు. మంథనిలో ఎక్సైజ్ శాఖ ఉన్నట్టా...? లేనట్టా..? అని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు.

కార్యాలయం అందుబాటులో లేనప్పటికీ అధికారులైన అందుబాటులో ఉండాలని, మంథని బయట ఆప్కారి శాఖ. మంథని పట్టణంలో పుట్టగొడుగుల్లా విస్తరించిన బెల్టు షాపులపై ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు. రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు.

అక్షిత
గురువారం । 21 । మార్చి । 2026

# ఉపాధి హామీ కూలీల కొలతలు తగ్గించాలి

### రెండు పూటల ఫోటో విధానాన్ని రద్దు చేయాలి

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి:** మంథని మండలం పోతారం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మే నెల కావడంతో నేల గట్టిగా మారడం వలన అధికారులు పెట్టిన కొలతల ప్రకారం



కూలీలు పని చేయలేక పోతున్నారని అన్నారు కొలతలు తగ్గించాలని డిమాండ్ చేశారు రెండు వేల పూటల ఫోటో యాప్ వలన కూలీలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామం నుండి నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి పనిచేయాల్సి వస్తుందని ట్రావెలింగ్ చార్జీలు చెల్లించాలని లేకుంటే వాహనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అలాగే వార వారం పే స్లిప్పులు అందించాలని బకాయి వేతనాలు విడుదల చేసి పని ప్రదేశంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్ గ్రామ అధ్యక్షులు బుద్ధార్తి వెంకటస్వామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

### మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**



నగర వ్యాప్తంగా త్రాగునీటిపై ప్రతి రోజు నిర్దేశించిన సరఫరా, తనిఖీ నివేదికలు, ఆక్షన్ ప్లాన్ వివరాలను అందించాలని ఇంజనీరింగ్ అధికారులను మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా విషయంలో భాగంగా బుధవారం నగరంలోని హై లెవల్ పరిదిలోని పలు డివిజన్లలో పర్యటించారు. త్రాగు నీటి సరఫరా తీరును అకస్మికంగా తనిఖీ చేశారు. పలు నివాస గృహాలను అధికారు లతో కలిసి సందర్శించి నీటి సరఫరా ఒత్తిడిని స్వయంగా పరిశీలిం చారు. పలు నివాస గృహాల యజమానులను నీటి సరఫరా సమయం ప్రకారం సరఫరా అవుతుందా, లేదా నీటి సరఫరాలో ప్రెషర్ ఎలా వస్తుందనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. హైలెవల్ నీటి సరఫరా అవుతున్న పలు డివిజన్లలో క్షేత్ర స్థాయిలో పర్యటించి లీకేజీలు తనిఖీ చేశారు. నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పలు సూచనలు చేస్తూ సమ్మర్ ఆక్షన్ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసే దిశగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. నగర వ్యాప్తంగా డివిజన్ల వారిగా డీఈ, ఏఈ అధికారులు, పిట్టర్, లైన్ మెన్ సిబ్బంది మంచి నీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. నీటి సరఫరా సమయంలో పైపులైన్, వాల్స్ లీకేజీలను గుర్తించి లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన ఎప్పటికప్పుడు అరికట్టాలని ఆదేశించారు. లీకేజీలు, లో ప్రెషర్ విషయంలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు స్పందించి వాటిని వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏఈ, డీఈ లు నీటి సరఫరా పర్యవేక్షణకు సంబంధించిన తనిఖీ రిపోర్ట్, ప్రణాళిక వివరాలను ప్రతి రోజు అందించాలని ఆదేశించారు. నీటి సరఫరా విషయంలో సమయపాలన పాటించాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా నగరంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముందస్తుగా రూపొందించిన 'సమ్మర్ యాక్షన్ ప్లాన్' ప్రకారం అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వేసవి కాలంలో అధికంగా త్రాగు నీటి అవసరాలు అధికంగా ఉంటాయి కాబట్టి ప్రజల అవసరాలకు అనుగు ణంగా ప్రతి డివిజన్‌కు షెడ్యూల్ ప్రకారం, నిర్దేశిత సమయం ప్రకారం తాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ సతీష్, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.





# రైతులను మోసం చేసే రైస్ మిల్లులను సీజ్ చేస్తాం..

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:**

ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి, రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు.

బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ గణపురంలోని లక్ష్మి గణపతి రైస్ మిల్, భూపాలపల్లి మండలం గొర్లవీడులోని వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయ్యిన వెంటనే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని, ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ట్రక్ షీట్‌లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమని, మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని, కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు.

గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు...వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని , మిల్లర్లు హామాలిని పెంచి దిగుమతి వేగవంతం చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్,జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# కాలుష్యం కట్టడి చేయాల్సిన మున్సిపాలిటీనే కాలుష్యానికి కేరాఫ్..!

### షాద్‌నగర్‌లో చెత్త దహనం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

### నెహ్రూనగర్, అయ్యప్ప కాలనీల్లో పొగలు.. ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్‌నగర్ మున్సిపాలిటీలో కాలుష్యాన్ని అరికట్టాల్సిన అధికారులే ప్రజలకు కాలుష్యాన్ని కానుకగా ఇస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెత్త నిర్వహణలో శాస్త్రీయ విధానాలు పాటించాల్సిన మున్సిపాలిటీ.. చెత్తను యథేచ్ఛగా కాల్చివేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.





ముఖ్యంగా నెహ్రూనగర్, అయ్యప్ప కాలనీ ప్రాంతాల్లో చెత్త దహనం కారణంగా దట్టమైన పొగలు వ్యాపించి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో దుర్వాసనతో పాటు పొగలు కాలనీలను కమ్మేస్తుండటంతో చిన్నారులు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారు నరకయాతన అనుభవిస్తున్నారని వాపోతున్నారు.

ఒకవైపు పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ కార్యక్రమాలు, కాలుష్య నియంత్రణ అంటూ ప్రచారం చేసుకునే అధికారులు... మరోవైపు బహిరంగంగా చెత్తను కాల్చివేయడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలు కాల్చడం వల్ల విడుదలయ్యే విషవాయువులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

"చెత్తను తొలగించాల్సింది పోయి కాల్చేస్తారా..? ప్రజల ఊపిరిని పొగతో నింపేస్తారా..?" అంటూ స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపాలిటీ నిర్లక్ష్యంతో కాలనీల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, వెంటనే చెత్త దహనానికి ముగింపు పలికి శాస్త్రీయ చెత్త నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాల్సిన వ్యవస్థే... ప్రజల ప్రాణాలపై పొగబాంబులు విసురుతుంటే బాధ్యత ఎవరిది..? షాద్‌నగర్ మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా..? లేక కాలుష్యపు పొగల్లో ప్రజలను మరింత ముంచేస్తారా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# నగర ప్రజలకు పరిశుభ్రత, మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** నగర ప్రజలకు పరిశుభ్రతతో పాటు మెరుగైన సౌకర్యాలు అందించేలా అధికారులు, సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో పర్యటించారు. 51 వ డివిజన్ వావిలాలపల్లితో పాటు కమాన్, ఆదర్శనగర్ వ్యవసాయ బీట్ మార్కెట్ తదితర ప్రాంతాలలో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. వావిలాలపల్లి ప్రాంతంలో స్థానిక కార్పోరేటర్ వేణు ఖాళీ స్థలాల్లో బహిరంగ మల మూత్ర విసర్జన, చెత్త చెదారం సమస్యలను కమీషనర్ దృష్టికి తెచ్చారు. దీంతో కమీషనర్ సంబంధిత అపరిశుభ్రత పై పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని కమాన్ ప్రాంతం ప్రధాన రహదారిలో డ్రైనేజీ సమస్యను తనిఖీ చేసి పరిశీలించారు. సంబంధిత డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలతో భారీగా చెత్త పేరుకుపోయి సమస్యగా మారడంతో స్థానిక ఉండి సిల్ట్ వ్యర్థాలను కార్మికులతో తొలగించారు. సంబంధిత డ్రైనేజీకి రెండు చాంబర్లు ఏర్పాటు చేసి నగర వ్యాప్తంగా డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని వ్యవసాయ బీట్ మార్కెట్ ను సందర్శించి స్థానికంగా అసంపూర్తిగా ఉన్నా మరుగు దొడ్లను తనిఖీ చేసి పరిశీలించారు. వెంటనే మరుదొడ్ల నిర్మాణం పనులను చేపట్టి వేగవంతం పూర్తి చేసి బీట్ మార్కెట్ కు వచ్చే రైతులకు, ప్రజలకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆదర్శనగర్



ప్రాంతం డ్రైనేజీలో మురుగు నీరు సులువుగా వెళ్లేలా సిల్ట్ తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నగర పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు."నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతిరోజూ ఉదయమే చెత్త సేకరణ, డ్రైనేజీల క్లీనింగ్ జరగాలన్నారు. నగరంలో ఎక్కడై చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంటే సంబంధిత యజమానులకు తెలిపి వాటిని శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పారిశుధ్య పనులను మరింత మెరుగు పరిచి స్వచ్ఛ్ సర్వేక్షన్ 2026 లో నగరపాలక సంస్థ ఉత్తమ ర్యాంకు సాధించేలా కార్మికులు సిబ్బంది కృషి చేయాలన్నారు. .ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ బండారి వేణు, ఎంహెచ్ఓ సుమన్, సానిటేషన్ సూపర్ వైజర్లు శ్యామ్ రాజ్, అనిల్ కుమార్, సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

# ఈ-ఔషధ విక్రయ విధానాన్ని రద్దు చేయాలి

### -ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా మెడికల్ దుకాణాల బంద్

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలను అనుమతించే విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా ఔషధ వ్యాపారుల సంఘం




అధ్యక్షుడు ఈర్ల కృష్ణయ్య డిమాండ్ చేశారు. భారీ రాయితీల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ మందుల విక్రయాల వల్ల చిన్నచితక ఔషధ వ్యాపారులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీసీడీఏ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ దుకాణాల బంద్ కొనసాగింది. ఈ నిరసన కార్యక్రమంలో వేలాది మంది ఔషధ వ్యాపారులు, పంపిణీదారులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెరిచి ఉన్న కొన్ని మందుల దుకాణాలను సంఘ నాయకులు స్వచ్ఛందంగా మూసివేయించారు. ఈ సందర్భంగా టీటీసీడీఏ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి అనుముల సంతోష్ మాట్లాడుతూ, ఆన్‌లైన్ ఔషధ సంస్థలు ఇష్టానుసారంగా భారీ రాయితీలు ప్రకటించడం వల్ల చిల్లర వ్యాపారులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. వైద్యుల సూచన పత్రాలను సరిగా పరిశీలించకుండా మందులు విక్రయించడం ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆన్‌లైన్ ఔషధ విక్రయాలపై కఠిన నియంత్రణలు అమలు చేసి, చిన్న వ్యాపారులను రక్షించాలని సంఘ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇర్లా కృష్ణయ్య, నిర్వహణ కార్యదర్శిగా అనుముల సంతోష్ కుమార్, ఉప అధ్యక్షులు పి కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి అనుముల సంతోష్, పట్టణ అధ్యక్షుడు దశరథ్, ప్రధాన కార్యదర్శి శశికాంత్, కోశాధికారి కే. కృష్ణ, సత్యనారాయణ, జ్ఞానేష్, చంద్రమోహన్, రచ్చప్ప, సతీష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# టాలివుడ్ "డ్రాగన్" యంగ్ టైగర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు అదుర్స్..

### రామకృష్ణ థియేటర్లో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు..

### అభిమాన సంఘం అధ్యక్షుడు పాలకొండ రజనీగౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం..

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న అభిమానులు

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** స్టూడెంట్ నెంబర్ వన్‌గా రంగంలోకి దిగి.. సింహాద్రిగా ఆయుధం పట్టి అభిమానుల చేత అదుర్స్ అనిపించిన డ్రాగన్ జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు స్థానిక రామకృష్ణ థియేటర్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు పాలకొండ రజనీ గౌడ్ ఆధ్వర్యంలో కార్యవర్గం, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రజనీ గౌడ్ మాట్లాడుతూ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో త్వరలో రానున్న డ్రాగన్ సినిమా అందరిని అలరించి భారీ విజయాన్ని సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అభిమాన సంఘం ఆధ్వర్యంలో జరిగే సేవా సంస్థ కార్యక్రమాలు ఎప్పటికీ




కొనసాగిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అందె రాజేశ్వర్, అందె జంగరాజ్, కుడుముల బాలరాజ్, సత్యం, రాజు, శంకర్ రాథోడ్, వీరేష్, సిహెచ్ కుమార్, కంసాన్ పల్లి సలీం, రామస్వామి, రమేష్, బావండ్ల సంతోష్ కుమార్, కంసాన్ పల్లి సాయి, బబ్లు, విగ్నేష్, శ్రీకాంత్, చంద్రశేఖర్, ప్రవీణ్, శ్రీను, ప్రకాష్, శ్రీరామ్, రాజేష్, ఎం చంద్రశేఖర్, నర్సింగరావు, చేగురు జంగం శ్రీశైలం, ఎలికట్ల శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు..




# గంజాయి విక్రయిస్తున్న నిందితుడు అరెస్ట్

### నిందితుని వద్ద నుండి ఒక కిలో గంజాయి స్వాధీనం

### నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో ఖానాపూర్ మండలం రామరెడ్డిపల్లి బస్ స్టాప్ సమీపంలో ఆకస్మిక దాడి నిర్వహించి,బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్ పాస్వాన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. నిందితుడి వద్ద నుండి ఒక కిలో (లక్ష రూపాయల విలువ) గల గంజాయి,ఒక రియల్‌మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.విచారణలో నిందితుడు బీహార్ రాష్ట్రం నుండి గంజాయి తీసుకువచ్చి ఖానాపూర్ ప్రాంతంలో చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు.

ఈ దాడిని, స్వాధీనం,విచారణ ప్రక్రియ మొత్తం కూడా ఈ-సాక్ష్య యాప్ ద్వారా వీడియో చిత్రీకరణ చేయడం జరిగింది.నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మాదకద్రవ్యాల వ్యాపారం, సరఫరా,గంజాయి సాగుపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ కేసును విజయవంతంగా ఛేదించిన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ సీఐ అజయ్, ఎస్ఐ రాహుల్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు

# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం

### మంత్రి కొండా సురేఖకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**వరంగల్, అక్షిత బ్యూరో:** 13.వ.డివిజన్ దేశాయిపేట్ లో బాబు జగ్జీవన్ జంక్షన్ వద్ద సర్వే నెం.308 ప్రభుత్వ భూమి (సుమారు గుంట నర) స్థానిక (బారాసా) నాయకులు కబ్జా చేసి గత వారం రోజుల నుండి నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని బుదవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ని కలిసి వివరాలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అనిల్ కుమార్.



ఈ విషయంపై స్పందించిన మంత్రి ఈ స్థలం లో దేశాయిపేట్ ప్రజల కోరకు ఒక గ్రంథాలయం మంజూరు చేయించి వాటికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. గతంలోనే ఇక్కడ గ్రంథాలయం నిర్మించేందుకు 2016-17 ఆర్థిక సంవత్సరం లో 4.90 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కొన్ని కారణాల వలన ఈ నిధులు ఆగిపోయినందున ఈ సారి తప్పకుండా నిధులు మంజూరు చేయించి గ్రంథాలయం పూర్తి చేయిస్తానని మంత్రి హామీనిచ్చారు.

కబ్జాదారులు ఎంతటి వారైనా సహించేది లేదని ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని సొంత నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు చేపడతామని గతంలో పట్టాలు పొంది లబ్ది పొంది అదే పట్టాతో పదే పదే లబ్ది పొందాలనుకోవడం మానుకోవాలని దీనిపై ప్రజా అవసరాల కోసం గ్రంథాలయం నిర్మించేందుకు తాము నిరంతర పోరాడుతామని మంత్రికి వినతి సమర్పించిన కాంగ్రెస్ నేతలు తెలిపారు.



### విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

# కంటి పరీక్షా శిబిరం

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి లోని సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శరత్ ఐమాక్స్ ఆసుపత్రి ఆద్వర్యంలో వైద్య సిబ్బంది విక్రం సింగ్, అనిల్, లెనిన్ ఈ పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి నేత్ర శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని వైద్య సిబ్బంది తెలిపారు.కార్యక్రమంలో సంఘ అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ఏయస్.ప్రకాశరావు, బూరుగు దాసు,సాంబశివరెడ్డి, సందరరావు, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

### ఆలయంలో ప్రత్యేక పూజలు

### రాష్ట్ర ప్రజలు క్షేమంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్న మంత్రి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ బుధవారం వరంగల్‌లోని చారిత్రక భద్రకాళి దేవాలయాన్ని సందర్శించారు.





ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ ప్రధాన అర్చకులు శేషు ఆధ్వర్యంలో ఈవో, వేద పండితులు, అధికారులు, మరియు ప్రజాప్రతినిధులు పూర్ణకుంభంతో, మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు.

స్వాగత మర్యాదల అనంతరం మంత్రి గర్భాలయంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.

రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె అమ్మవారిని వేడుకున్నారు.

దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు మంత్రి కొండా సురేఖకి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను మంత్రి కి బహూకరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





### నగరంలో జ్యువెలరీ షోరూంలు, హోటళ్లలో

# పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

### భద్రతా ప్రమాణాల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు.

### పోలీస్ కమిషనర్ గౌస్ అలం

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు పలుబంగారు ఆభరణాల షోరూంలు, లాడ్జీలు, బసచేసే హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, వేణుగోపాల్, వాసాల సతీష్, ఇన్స్పెక్టర్ రాంచందర్ రావుతో పాటు స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ హోటళ్లు, జ్యువెలరీ షోరూంల నిర్వాహకులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. బంగారు ఆభరణాల షోరూంలలో కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు ఉండాలని జ్యువెలరీ దుకాణాల్లో ఖచ్చితంగా అర్హత గల భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు. షోరూంల ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, లోపలికి వచ్చే వారిని తనిఖీ చేయడానికి హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్లను ఖచ్చితంగా ఉపయోగించాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అప్రమత్తం చేయడానికి దుకాణాల్లో పలు చోట్ల 'ఎమర్జెన్సీ అలారమ్స్' అమర్చాలని, వాటిని నొక్కిన వెంటనే పోలీసులకు సమాచారం అందేలా అధునాతన సాంకేతికతను అను సంధానం చేసుకోవాలన్నారు. హోటళ్లు, లాడ్జీల నిర్వాహకులకు పలు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. హోటళ్లలో రూమ్ లు అద్దెకు ఇచ్చే సమయంలో కస్టమర్ల నుంచి ఖచ్చితంగా ఆధార్ కార్డ్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులను సేకరించాలి. వారు ఇచ్చే ఫోన్ నంబర్లను క్రాస్ చెక్ నిజమా కాదా అని సరిచూసుకోవడం చేసుకోవాలి. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలి. అన్ని వ్యాపార సముదాయాలు, హోటళ్లలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని, వాటి విజువల్స్ స్పష్టంగా ఉండేలా బ్యాకప్ సామర్థ్యం సరిగ్గా ఉండాలని స్పష్టం చేశారు. నగరంలో ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని, వ్యాపార సంస్థల నిర్వాహకులు పోలీసుల నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహించి, నగర భద్రతలో భాగస్వాములు కావాలని సిపి గౌష్ ఆలం పిలుపునిచ్చారు. భద్రతా ప్రమాణాల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రైతుల కష్టాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ సర్కార్

### జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**

ఆరుగాలం రైతు కష్టించి పండించిన పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని ఇబ్బందుల గురి చేస్తుందని, ప్రధానంగా నాణ్యమైన ఏ గ్రేడ్ పంటలను సైతం బి గ్రేడ్ గా మార్చడం, తాలు, తరుగు పేరిట కోతలు శాతం ఉండాల్సిన తేమ శాతం 11 శాతం కి పడిపోయిందన్నారు. దీనివల్ల రైతులు క్వింటాల్‌కు అదనంగా 7 కిలోల ధాన్యాన్ని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా కొనసాగుతున్నాయని, రైతులకు పంటపై ఏలాంటి ఆంక్షలు, కోతలు విధించకుండా పంట కొనుగోళ్ళను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను వెంటనే రెట్టింపుచేయాలని,నాణ్యమైన ధాన్యాన్ని బి-గ్రేడ్ కింద



విధించి కాంగ్రెస్ సర్కార్ మిర్రర్లతో కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. బుధవారం కొత్తపల్లి మండలంలో పంట కొనుగోలు కేంద్రాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక అధికార యంత్రాంగం తీరుపై ధ్వజమెత్తి మాట్లాడారు. నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే 'బి-గ్రేడ్'గా మారుస్తూ, క్వింటాల్‌కు రూ. 20 చొప్పున ధరలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని, దీనివల్ల 17 కొంటున్న మిల్లర్లపై, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, చీటింగ్ కేసులు నమోదు చేయాలనీ ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి సర్పంచులు కోమటిరెడ్డి అంజన్ కుమార్ నునుగొండ మానస ప్రవీణ్ తోపాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు





# ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి భాదితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ తెలిపారు. వరంగల్ సీపీ బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు చేశారు. బుదవారం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్లకు సీపీ తనిఖీ చేశారు.

ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు.చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహనా కల్పించాలని,రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని,అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు.

ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ చిన్నరావుపేట, నెక్కొండ ఎస్.ఐలు రాకేష్ రెడ్డి, మహేందర్ లు పాల్గొన్నారు.

# మీ స్పందనే ఓ ప్రాణం..

## వెంటిలేటర్‌పై కేశవపట్నం వాసి శ్రీనివాస్

**రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు**

**హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స.. పరిస్థితి విషమం**

**రోజుకు లక్షల్లో ఖర్చు**

**దాతల సాయం కోసం పేద కుటుంబం ఎదురుచూపు**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి కుటుంబాన్ని పోషించుకుంటున్న ఓ యువకుడిపై విధి కన్నెర్రజేసింది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. చికిత్స ఖర్చులు లక్షల్లో పెరుగుతుండగా, ఆ కుటుంబం చేతిలో చిల్లిగవ్వ లేక దాతల సహాయం కోసం వేడుకుంటోంది.



వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన సామల శ్రీనివాస్ భార్య సుప్రియ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీరికి ఐదేళ్ల కుమార్తె, 9 నెలల కుమారుడు ఉన్నారు.ఈ నెల 13న విధులు ముగించుకుని రాత్రి బైక్‌పై ఇంటికి వస్తున్న సమయంలో శంకరపట్నం మండలం ఎరడపల్లి -- తాడికల్ మార్గంలో రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్పలు కనిపించక బైక్ అదుపు తప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.

స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్‌లో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించినప్పటికీ మరుసటి రోజు పరిస్థితి మరింత విషమించడంతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు.

అక్కడి వైద్యులు చిన్న మెదడుకు సంబంధించిన నరాలు దెబ్బతిన్నాయని, పరిస్థితి అత్యంత సీరియస్‌గా ఉందని తెలిపారు. ప్రస్తుతం కదలికలు లేక వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగుతోంది.

ఈ ఘటనతో శ్రీనివాస్ తల్లిదండ్రులు గౌరవ్వ -- మధునయ్య, భార్య సుప్రియ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. చికిత్సకు రోజురోజుకు ఖర్చు పెరుగుతుండటంతో ఆ కుటుంబం దాతల సహాయం కోసం ఆశగా ఎదురు చూస్తోంది. శ్రీనివాస్ ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం ద్వారా అతడి ప్రాణాన్ని నిలబెట్టాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

**"సాయం అందించాల్సిన ఖాతా వివరాలు"**

పెరు, పొరశీడ్ల సుప్రియ
అకౌంట్ నెంబర్ 62324674552
ఐ ఎఫ్ సి కోడ్ ఎస్ బి ఐ ఎన్0020136
బ్రాంచ్ జమ్మికుంట
ఫోన్ పే,గూగుల్ పే, నెంబర్
9000747938

# పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా..?

## సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** మైనర్ బాలికను వేధించి, అత్యాచారం చేసిన బండి సాయి భగీరథ కేసులో తన తండ్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పనిచేస్తున్న బండి సంజయ్ అధికారంలో ఉండగా కేసు విచారణ ఎలా సాధ్యమని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఒక ప్రకటనలో అన్నారు.




సామాన్యుడు నేరం చేస్తే ఫోక్సో చట్టంలో సీట్ వేస్తారా" పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు.

నేరారోపణ ఉన్న తన కొడుకును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ 9 రోజులు పోలీసులకు దొరకకుండా తన కొడుకును ఎందుకు కాపాడాడని, నేరం చేయనప్పుడు కోర్టు ముందు లొంగిపోయి విచారణ ఎదుర్కొనవచ్చు కదా. సామాన్యుడి కొడుకు నేరం చేస్తే తన తల్లిదండ్రులను తీసుకొచ్చి పోలీస్ స్టేషన్లో కూర్చుండబెట్టి తన కొడుకు ఆచూకీ తెలపమంటూ వేధించే పోలీసు అధికారులు బండి సంజయ్ కొడుకు విషయంలో ఎందుకు వెనకాడారని అన్నారు.

ఇప్పటికీ బండి సాయి భగీరథ ఫోను స్వాధీనం చేసుకున్నప్పటికీ అందులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు సిమ్ మాయం చేసి ఎక్కడో పోయిందని డొంక తిరుగుడు సమాధానాలు చెప్తున్నారని అన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిగా ఉంటే బాధితురాలికి న్యాయం జరగదని, ఈ కేసు సజవుగా విచారణ కొనసాగదని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఎంపిజె సభ్యులకు ఘన సన్మానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ ఉద్యోగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ ఎంపిజె సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ఇరువురు సభ్యులకు స్థానిక ఎంపిజె కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిజె జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన సయ్యద్ నాసర్ అహ్మద్ ఇటీవల ఎంపీడీఓ కార్యాలయ సూపరిండెంట్ పదవి నుండి ఎంపిజె జిల్లా




ఉపాధ్యక్షులుగా కొనసాగిన ఎండి రజబ్ అలీ రిక్కా బజార్ పాఠశాల ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలతో పాటు సామాజిక బాధ్యతను సమర్థంగా నిర్వర్తించిన నాసర్ అహ్మద్ రజబ్ అలీ లు సంస్థకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలోనూ సంఘ సేవలోనూ వారు చూపిన నిబద్ధత యువతకు మార్గదర్శకమని కొనియాడారు.

ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన సయ్యద్ నాసర్ అహ్మద్ ఎండి రజబ్ అలీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ఇకపై పూర్తి సమయాన్ని ఎంపిజె సంస్థ అభివృద్ధి సభ్యుల సంక్షేమం కోసం కేటాయిస్తూ సేవలు అందిస్తామని తెలిపారు. సంస్థ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిజె ఉపాధ్యక్షులు ఎండి జహీర్ కోశాధికారి ఎండి హకీమ్ కార్యదర్శులు బి సతీష్ సయ్యద్ రఫీక్ సభ్యులు షేక్ హుసేన్ మియా ఎండి మహిముద్ ఎండి అహ్మద్ ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో.. హెచ్‌బిఎల్‌లో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేత

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**
నందిగామలోని హెచ్ బి ఎల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తూ గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన మల్లేష్ కుటుంబ సభ్యులకు హెచ్బిఎల్ పరిశ్రమ హెచ్ ఆర్ మేనేజర్ అబ్దుల్ కలాం బుధవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా రూ.10 లక్షల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ, అంతి రెడ్డి గూడ సర్పంచ్ భర్త గడ్డల యాదగిరి,నందిగామ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి కుమార్ గౌడ్,మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు,హెచ్బిఎల్ నిర్వాకులు కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి , శ్రీకాంత్ గౌడ్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి,తదితరులున్నారు. అంతకుముందు ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు చేసి ప్రసాదం స్వీకరించారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ నిరసన...

### మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:**
పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ డీసీసీ భవన్ నుంచి అశోక జంక్షన్ వరకు మోదీ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తైన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో ఇంధన ధరలు పెరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.

బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు



సామాన్య ప్రజల జేబులు ఖాళీ చేస్తోందని ఆరోపించారు. పెరిగిన ఇంధన ధరల ప్రభావం అన్ని నిత్యావసర వస్తువుల ధరలపై పడుతూ మధ్యతరగతి, పేద ప్రజల జీవనాన్ని మరింత భారంగా మారుస్తోందని పేర్కొన్నారు. రైతు నుంచి ఆటో డ్రైవర్ వరకు ప్రతి వర్గం ఈ ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని, పెంచిన ఇంధన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆవేదనను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకుని ధరలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, మాజీకార్పొరేటర్ పోతుల శ్రీమాన్, మాధవి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి

**ఇది ఎనుకట పెద్దలు అన్నారు సామెత**

**... కానీ పచ్చని చెట్లు భూ కబ్జాలకు అడ్డు అంటున్నారు .**

**ప్రముఖ వ్యాపారవేత్తలు కొందరు...**

**పెద్దపల్లి అక్షిత ప్రతినిధి:**
మంథని మండలంలో పచ్చని చెట్లు అటు మంథని ఆర్ అండ్ బీ రోడ్ ను అనుకోని ఇటు సూరయ్య పల్లి గ్రామ పంచాయితీ ని అనుకుని ఎన్నో ఏండ్లుగా ఎవ్వరు సుక్కా నీరూ పోయకున్నా చక్కని వృక్షం గా ఎదిగిన పచ్చని చెట్టుఇది .

వివరాల్లోకి వెళితే... అటు మంథని పెట్రోల్ బంక్ నుండి మాతా శిశు ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఇటు సూర య్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎక్సైజ్ శాఖకు కేటాయించిన ఖాళీ స్థలంలో రోడ్డుకు పక్కన ఓ పచ్చని చెట్టు ఉండేది... ఎవ్వరు సుక్కా నీరు పొయ్యకున్న సక్కగా పెరిగిన ఆ చెట్టును కొందరు వ్యాపారవేత్తలు, భూకబ్జాదారులు కలిసి మంగళవారం అర్ధ రాత్రి ఆ పచ్చని చెట్టుకు నిప్పు అంటించారు రాత్రికి రాత్రే రోడ్డు పక్కన ఉన్న ఆ పచ్చని చెట్టును మంటల్లో కాల్చివేసి అక్కడ ఉన్నటువంటి ఖాళీ స్థలాన్ని కబ్జా చేయాలని కొందరు కావాలనే ఆ చెట్టుకు నిప్పు అంటించినట్టు అనిపిస్తుంది... కావును అటవీ శాఖ సూరయ్య పల్లి



గ్రామ పంచాయతీ అధికారులు ఆ పచ్చని చెట్టుకు నిప్పంటించి మంటల్లో నిలువునా కాల్చినా వారిని వెంటనే గుర్తించి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ సంబంధిత అధికారులు తిరిగి అక్కడ చెట్టును నాటే ప్రయత్నం చేయాలని పలువురు ప్రకృతి ప్రేమికులు మండిపడుతున్నారు. చెట్టును కాల్చి వేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోని అక్రమంగా పచ్చని చెట్టుకు నిప్పు పెట్టిన వారిని గుర్తించి తగు జరిమానా విధిస్తారో లేక ఒక చెట్టే కదా అని పట్టించుకోకుండా ఉంటారో వేచి చూడాలి.

## ఉపాధి కూలి 307 రూపాయలు కట్టి ఇవ్వాల్సిందే

**పెద్దపెల్లి అక్షిత ప్రతినిధి**
మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రోజు కూలి 307 రూపాయలు కట్టి ఇవ్వాల్సిందేనని అధికారులను డిమాండ్ చేశారు వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని వేసిన టెంట్లు సరిపోవటం లేదని అదనంగా కూలీలకు సరిపడే టెంట్లు వేయాలని సరిపడు నీటి సౌకర్యం కల్పించాలని మెడికల్ ఇట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు అలాగే రెండు పూటల ఐరిస్ ఫోటో విధానం వలన కూలీల కళ్ళకు ప్రమాదం ఉందని అన్నారు రెండు పూటలా ఫోటో విధానాన్ని రద్దు చేయాలని కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏల్పుల సురేష్ గ్రామ అధ్యక్షుడు ఉడుత లింగయ్య తో పాటు కూలీలు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పటాన్‌చెరు తొంబ్స్ వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహణ

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాల్లో టూరిజం వారోత్సవం సందర్భంగా బుధవారం పటాన్‌చెరు తొంబ్స్ వద్ద హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, విద్యార్థులు, యువత, మున్సిపల్ అధికారులు, టూరిజం శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టూరిజం శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చారిత్రక, సాంస్కృతిక వారసత్వ కట్టడాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పటాన్‌చెరు తొంబ్స్ ప్రాంత చరిత్రకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని, యువతలో వారసత్వ సంపదపై అవగాహన పెంపొందించేందుకు హెరిటేజ్ వాక్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. టూరిజం వీక్‌లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, యువత చరిత్రను తెలుసుకొని వారసత్వ సంపద పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.






# చరిత్ర తిరగరాయాలి
# కేసిఆర్‌ను సీఎం చేయాలి

**- మాజీ ఎంపీ నామ**

**-పార్టీ సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా పని చేయాలి**

ఖమ్మం/అక్షిత బ్యూరో : కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి బలం అని కార్యకర్తలు నాయకులే బలగమని అని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు ఖమ్మంలోని తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన ఖమ్మం మధిర వైరా ఇల్లందు నియోజకవర్గాల సభ్యత్వ నమోదు మండల ఇంచార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలతో కలిసి మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి కేసిఆర్ చేసిన కృషిని కొనియాడారు. మరల చరిత్ర తిరగరాసి కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. లక్షలాది మంది కార్యకర్తల బలం ఒక్క బీఆర్ఎస్ పార్టీకే సొంతమన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో తాను తొలి ఓటు వేశానని ఆ సందర్భానికి కేసిఆర్ సాక్షిగా ఉన్నారని గుర్తుచేశారు. గత రెండు దశాబ్దాలుగా ఉద్యమకారులు కార్యకర్తలు నాయకులు పార్టీకి అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. జిల్లాలో 10కు 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకోవడం అవసరమని అందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతను చైతన్యవంతం చేయాలని, మండల ఇంచార్జ్‌లకు భవిష్యత్‌లో పార్టీ ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ఎలాంటి కష్టాల్లో ఉన్నా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పదవులు లేకపోయినా సేవలందిస్తున్న వారికి పార్టీ తగిన గుర్తింపు అవకాశాలు కలిపిస్తుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం పగడాల నాగరాజు ఆర్జేసి కృష్ణ దిండిగల రాజేందర్ ఖమర్ మంజుల గిరిబాబు మండల పట్టణ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో హెరిటేజ్ వాక్..




అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం టూరిజం శాఖ ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా ఇంచార్జి టూరిజం శాఖ అధికారి చిర్రా రఘు అన్నారు...

భూపాలపల్లి జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రం నుండి కోటగుళ్ల గుడి వరకు విద్యార్థులతో,యువకులతో కలసి హెరిటేజ్ వాక్ ను నిర్వహించారు..విద్యార్థులకు చిన్ననాటి నుండే చారిత్రక, పర్యాటక ప్రదేశాల గురించి అవగాహన కల్పించాలని టూరిజం శాఖ అధికారులు తెలిపారు..ఈ కార్యక్రమంలో గణపురం ఉప సర్పంచ్ కృష్ణ , ఆర్కియాలజి డైరెక్టర్ బుజ్జీ , సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రవీందర్ , యువకులు, తదితరులు పాల్గొన్నారు..

# నీటి సంపులో పడి చనిపోయిన పాప కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్**

**మరియు తాండ్ర గ్రామస్తులు**

కల్వకుర్తి అక్షిత ప్రతినిధి

కల్వకుర్తి మండలం,తాండ్ర గ్రామంలో సంపులో మునిగి చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక బీ నాయకుల ద్వార తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ పాప బొల్లె మహిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది,తాండ్ర గ్రామంలో బొల్లె బాలకృష్ణ లక్ష్మమ్మ దంపతుల కూతురు మహిత,ప్రమాదవశాస్తూ నీటి సంపులో పడి చనిపోవడం జరిగింది, పాప తండ్రి బొల్లె బాలకృష్ణ ది రెక్కాడితేకానీ డొక్కాడని నిరుపేద కుటుంబం, కావున ఆ తండ్రి పరిస్థితిని అర్థం చేసుకున్న తాండ్ర గ్రామ యువకులు ఆర్థికంగా సహకరించి తమ విశాల హృదయాన్ని



చాటుకున్నారు. అదేవిధంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వర్ మరియు కాయితి భూపాల్ రెడ్డి బొజ్జ రాజశేఖర్ రెడ్డి బొజ్జ అశోక్ రెడ్డి కూడా ఆర్థికంగా సహకరించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మణమ్మ మైబుయాదవ్ ,సింగిల్ విండో డైరెక్టర్ లింగం నిరంజన్, జెనిగల నరేష్, వెంకట్రాంరెడ్డి, మావురుగల్ల రమేష్,బొల్లె లక్ష్మణ్,మావురుగల్ల పరశురాములు, బొల్లె రామస్వామి,బొల్లె జగన్,బొల్లె దేవరాజ్, మరియు బిఆర్ఎస్ నాయకులు ,గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం నిల్వ చేసేందుకు గోదాంలను సిద్ధం చేయాలి

**ధాన్యం తరలించేందుకు వాహనాలు, లోడింగ్, అన్ లోడింగ్ కు హమాలీల సంఖ్యను ఇంకా పెంచాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల, అక్షిత:



ధాన్యం నిల్వ చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాంలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

ధాన్యం సేకరణ, గోదాంల వినియోగం, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంపు, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, సన్న రకాల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం, తదితర అంశాలపై బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని, చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా సేకరణలో పురోగతి పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకువచ్చి, ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను వాహనాల ద్వారా తరలించడం, దీని కోసం సరిపడా వాహనాలు సమకూర్చేలా సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. హమాలీల సంఖ్యను మరింత పెంచి ధాన్యం లోడింగ్, మిల్లులు, అపరల్ పార్కులో అన్ లోడింగ్ చేయడంలో వేగం పెంచాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. సన్న రకం వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వచ్చే సీజన్ లో రైతులు సన్న రకం వరి సాగు చేసేలా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన, విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. అకాల వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, త్వరితగతిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# వచ్చే నెల 25 నుంచి ఇంటింటి సర్వే...

జగిత్యాల అక్షితబ్యూరో: జగిత్యాల జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ పకడ్బందీగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.

కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా జూన్ 25 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని జులై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామన్నారు. జులై 31 నుంచి ఆగస్టు 30వరకు అభ్యంతరాలను స్వీకరించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామన్నారు. ఇంటింటి సర్వేలో ఓటర్ల వివరాల ధ్రువీకరణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపు ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. కచ్చితమైన ఓటరు జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ అన్నారు.